క్లుప్తంగా

వెంకన్నకు ప్రత్యేక పూజలు

పెందుర్తి: స్థానిక వెంకటాద్రిపై శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే సుప్రభాత సేవ, ఆరాధన, బాలభోగం చేశారు. అనంతరం తోమాల సేవ జరిపారు. సహస్ర నామార్చన, రాజభోగం, సర్వ దర్శనాలు జరిగాయి. వెంకన్న సన్నిధిలో భక్తులు తులాభారం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల కోసం వెంకటాద్రి దిగువ నుంచి ఉచిత రవాణా సదుపాయం కల్పించారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

అప్పన్నకు వైభవంగా నిత్యకల్యాణం



తలంబ్రాల ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శనివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలో వేదికపై స్వామివారిపై ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్టింపజేసి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కల్యాణాన్ని నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

వేద పాఠశాలలో జంధ్యాల పౌర్ణమి



నూతన యజ్ఞోపవీతధారణ ఘట్టం నిర్వహిస్తున్న వేద విద్యార్థులు

సింహాచలం: జంధ్యాల పౌర్ణమి వేడుకలను శనివారం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉదయం వేద విద్యార్థులంతా నూతన యజ్ఞోపవీతధారణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గాయత్రీ మంత్ర జపం నిర్వహించారు. సరస్వతీదేవిని పూజించారు.

అప్పన్న అన్నప్రసాద పథకానికి విరాళం



ఈవో త్రినాథరావుకి చెక్కు అందజేస్తున్న మావూరి వెంకటరమణ

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్నప్రసాద పథకానికి శనివారం సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ రూ. 2 లక్షల విరాళం అందజేశారు. సింహగిరికి కుటుంబ సమేతంగా వచ్చిన ఆయన సంబంధిత చెక్కుని దేవస్థానం ఈవో వి.త్రినాథరావుకి అందజేశారు. దేవస్థానం తరపున దాతకు స్వామివారి దర్శనం కల్పించి ప్రసాదం, శేషవస్త్రం, ఆశీర్వచనం అందజేశారు.

ఘనంగా స్ఫటికలింగం ప్రారంభోత్సవం



శివాలయంలో పూజలు చేస్తున్న మళ్ల విజయ ప్రసాద్

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలోని గౌరీపరమేశ్వరులను వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయ ప్రసాద్ శనివారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్ఫటిక శివలింగాన్ని అత్యంత వైభవోపేతంగా ప్రారంభించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మళ్ల అప్పారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి

అగనంపూడి: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో హరిత వనాన్ని అభివృద్ధి చేసేందుకు విరివిగా మొక్కలు నాటాలని ఏపీఎన్‌జీసీ అనకాపల్లి జిల్లా కోఆర్డినేటర్ శిష్టు ఖగేశ్వరరావు కోరారు. అగనంపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు, అతిథులతో మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలన్నారు. హరిత ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. నాటించిన మొక్కలకు విద్యార్థులతో యాప్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు వర్మ, రాధారాణి, అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

రక్షిత భవనాలకే.. రక్షణ కరువు

శ్లాబులు, గచ్చులు, గోడలు దెబ్బతిని కూలేందుకు సిద్ధం

చెదలు పట్టి ఊడిపోతున్న తలుపులు, కిటికీలు

భయాందోళనలో సమీప ప్రాంత ప్రజలు

పరవాడ:

తుపాను అత్యవసర పరిస్థితుల్లో లోతట్టు ప్రాంత ప్రజలను రక్షించేందుకు అనేక ఏళ్ల క్రితం రూ.లక్షలు వెచ్చించి వాడచీపురుపల్లి, దలాయిపాలెం, వెంకటపతిపాలెం గ్రామాల్లో తుపాను రక్షిత భవనాలను ప్రభుత్వం నిర్మించింది. అప్పట్లో నూతన భవనాలను ప్రజోపయోగ కార్యక్రమాల కోసం వినియోగించారు. భవనాలు మరమ్మతులకు గురి కావడంతో వాటిని పక్కన పెట్టారు. దీంతో వాటి ఆలనా పాలనా చూసే నాథుడు లేని కారణంగా శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎండకు ఎండి వర్షాలకు తడిసిపోతున్నాయి. భవనాల శ్లాబులు, గచ్చులు, గోడలు పూర్తిగా దెబ్బతిని కూలిపోతున్నాయి. తలుపులు, కిటికీలు చెదలు పట్టి ఎక్కడికక్కడ ఊడిపోయాయి. ప్రస్తుత వర్షా కాలంలో భారీ వర్షాలు పడితే శిథిల భవనాలు ఏ క్షణాన కూలిపోతాయోనని సమీపంలో నివసిస్తున్న ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కూలేందుకు సిద్ధంగా ఉన్న తుపాను షెల్టర్లను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి అధికారులకు మొర పెట్టుకుంటున్నా వినే నాథుడే కనిపించలేదని వాపోతున్నారు.

శ్లాబు పెచ్చులూడిపోతున్న వాడచీపురుపల్లి తుపాను రక్షిత భవనం..

వాడచీపురుపల్లిలో నిర్మించిన తుపాను షెల్టర్ పరిస్థితి కూడా ఇలానే ఉంది. దీన్ని కొన్నేళ్ల పాటు ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించారు. మరి కొంత కాలం అంగన్‌వాడీ సెంటర్ కోసం వినియోగించారు. ఆ తర్వాత భవనం మరమ్మతులకు గురి కావడంతో వదిలేశారు. ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థకు చేరి శ్లాబులు పెచ్చులూడిపోయి పడుతున్నాయి.

మెట్ల మార్గం పూర్తిగా కూలిపోయింది. భవనం ఏ క్షణంలోనైనా కూలిపోయే స్థితికి చేరింది. భవనం చుట్టుపక్కల ప్రజలు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. వారంతా శిథిల భవనాలను చూసి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు.

దలాయిపాలెం తుపాను షెల్టర్ పరిస్థితి మరీ దారుణం..

దలాయిపాలెంలో నిర్మించిన తుపాను షెల్టరు పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. భవనం ఏ క్షణంలోనైనా కూలిపోయే స్థితికి చేరింది. భారీ వర్షాలు పడితే ఏ క్షణంలోనైనా అది కూలిపోతుందని భవనం పక్కనే నివాసం ఉంటున్న కుటుంబాల వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలమైన తుపాను భవనాలను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



వాడచీపురుపల్లిలో శిథిలావస్థకు చేరి కూలిపోతున్న తుపాను రక్షిత భవనం



దలాయిపాలెంలో కూలడానికి సిద్ధంగా ఉన్న తుపాను రక్షిత భవనం

భయాందోళనలో వెంకటపతిపాలెం ప్రజలు..

నాయుడుపాలెం శివారు వెంకటపతిపాలెంలో ఏర్పాటు చేసిన తుపాను షెల్టర్‌లో కొంత కాలం బీసీ వసతి గృహం నడిపారు. భవనం మరమ్మతులకు చేరడంతో వసతి గృహాన్ని ఖాళీ చేసి వేరొక భవనంలోకి మార్చారు. నాటి నుంచి నేటి వరకు భవనం యోగాక్షేమాలు చూసే నాథుడు లేక పూర్తిగా శిథిల దశకు చేరి ఏ క్షణంలో కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది.



వెంకటపతిపాలెంలో కూలడానికి సిద్ధంగా ఉన్న తుపాను రక్షిత భవనం

రహదారి పక్కనున్న ఈ శిథిల భవనం ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

భయమేస్తోంది..



వాడచీపురుపల్లిలో నిర్మించిన తుపాను షెల్టర్ శిథిలావస్థకు చేరింది. భారీ వర్షాలు పడితే శిథిల భవనం కూలిపోయే ప్రమాదం ఉంది. షెల్టర్‌ను ఆనుకుని నివసిస్తున్న పలు కుటుంబాలు భయాందోళనలో బితుకుబితుకుమంటూ జీవిస్తున్నాయి. ఈ తుపాను రక్షిత భవనాన్ని వెంటనే తొలగించాలి.

– ఎన్నేటి మల్లయ్య, స్థానికుడు, వాడచీపురుపల్లి

అధికారులు పట్టించుకోవటంలేదు..



కూలేందుకు సిద్ధంగా ఉన్న దలాయిపాలెం తుపాను షెల్టర్‌ను తొలగించాలని మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు అధికారులే బాధ్యత వహించాలి. భవనం పక్కనే నివసిస్తున్న కుటుంబాలు ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నాయి.

– వెలుగుల అనిల్, స్థానికుడు, దలాయిపాలెం

ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలి..



వెంకటపతిపాలెంలోని శిథిలమైన తుపాను షెల్టర్‌ను తొలగించి ఆ స్థలాన్ని ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలి. కూలడానికి సిద్ధంగా ఉన్న భవనాన్ని తొలగించాలని అధికారులకు విన్నవించినా ఫలితం కనిపించలేదు. సమస్యను అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలి.

– చీపురుపల్లి వెంకటరమణ, స్థానికుడు, వెంకటపతిపాలెం

సంతోషంగా రాఖీ సంబరాలు



పోలీసులకు రాఖీలు కడుతున్న బ్రహ్మకుమారీలు



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి: రక్షా బంధన్ వేడుక శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లోని సిబ్బందికి పెందుర్తిలోని బ్రహ్మకుమారీస్ రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. సుజాతానగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రక్షా బంధన్ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు మహిళలు రాఖీలు కట్టారు.

ఆదివాసీల అభ్యున్నతికి కృషి

పెందుర్తి: నియోజకవర్గంలో ఉన్న ఆదివాసీలు, ఆదివాసీ ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. పెందుర్తి ప్రాంత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చినముషిడివాడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా తనతో నేరుగా చెప్పవచ్చని గిరిజన ఉద్యోగులకు సూచించారు. కార్పొరేటర్ శానాపతి వసంత శంకర్రావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.వి సతీష్‌కుమార్, సంఘం అధ్యక్షుడు లకే చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి దీసరి భాస్కరరావు, కోశాధికారి శెట్టి జయదాసు, సంఘం ప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్‌బాబు తదితరులు

తుప్పలు, డొంకలతో ఇక్కట్లు

పరవాడ: వాడచీపురుపల్లి–కలపాక రహదారిలో దట్టంగా పెరిగిన తుప్పలు, డొంకలతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా దలాయిపాలెం ఉప్పుగల్లీల వద్ద రోడ్డుకు ఇరువైపుల దట్టంగా పెరిగిన ముళ్ల పొదలతో స్కూల్ బస్సు విద్యార్థులతో పాటు హిందూజా, ఎన్టీపీసీ, ఉప్పుగల్లీ పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు, రోజువారీ కూలీలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారిలో నడుస్తున్న స్కూల్ బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులకు రోడ్డు పక్కనున్న ముళ్ల పొదలు విద్యార్థుల కళ్లకు తగులుతుండడంతో తీవ్రంగా గాయపడుతున్నారు. రహదారిలో దట్టంగా పెరిగిన ముళ్ల పొదలను తొలగించాలని అధికారులను కోరినా ప్రయోజనం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి రోడ్డు, భవనాల శాఖ అధికారులు దట్టంగా పెరిగిన ముళ్ల పొదలను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



దలాయిపాలెం రోడ్డులో దట్టంగా పెరిగిన తుప్పలు

స్మార్ట్‌మీటర్లు వద్దంటూ నిరసన

సింథియా: అదానీ ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించకుండా ప్రజలు అడ్డుకోవాలని ముఠా కార్మిక సంఘం అధ్యక్షుడు పి.పైడిరాజు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురం వాకింగ్ పార్కు వద్ద పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విద్యుత్ మీటర్ల రీడింగ్ సిబ్బందితో తీయిస్తూ ప్రక్రియ ఆటంకాలు లేకుండా సాగుతుందని, కానీ అదానీ ప్రయోజనాలకు అనుగుణంగా స్మార్ట్ మీటర్లు బిగించాలని ఆదేశించడం అన్యాయమన్నారు. ఇప్పటికే అదానీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను పరిశ్రమలకు, వాణిజ్య సముదాయాలకు బిగించారని, తాజాగా అపార్ట్‌మెంట్‌లకు కూడా బిగించాలని చూస్తున్నారని, ఇది చాలా అన్యాయమన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ, జనసేన నాయకులు విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారని, మంత్రి నారా లోకేష్ అదానీ స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టమని ప్రజలకు పిలుపునిచ్చారని, అధికారంలోకి వచ్చాక స్మార్ట్‌మీటర్లను ప్రోత్సహించడం సమంజసం కాదన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించడంతో పాటు స్మార్ట్ మీటర్ల వెనక్కి తీసుకోవాలని, లేదంటే కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి గండి రమణ, ముఠా కార్మికులు అప్పలనాయుడు, సత్యారావు, బి.అప్పారావు, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.



స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ముఠా కార్మికులు

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

అగనంపూడి: గర్భిణులు ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే పిల్లలు చురుగ్గా ఉంటారని అగనంపూడి ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపీకృష్ణ అన్నారు. వీరి కోసం రోటరీ క్లబ్ సౌత్ జోన్ ఆధ్వర్యంలో సమకూర్చిన ప్రొటీన్ పౌడర్, ఐరన్ టానిక్‌లను శనివారం పంపిణీ చేశారు. ప్రతి నెలా ఈ కార్యక్రమం చేపడుతుండడం వల్ల గర్భిణుల్లో రక్తహీనత సమస్య ఉండబోదని, అలాగే అన్ని పోషకాలు సమృద్ధిగా అందుతాయని చెప్పారు. అలాగే రోగుల అవసరార్థం స్ట్రెచర్ ట్రాలీ బహూకరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు పి.వై.నాయుడు, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉగ్గిన శ్రీనివాసరావు, ఆర్.వి.రాజశేఖర్, జోగారావు, బోరకుమార్‌రెడ్డి, బి.కొండలరావు పాల్గొన్నారు.



స్ట్రెచర్ ట్రాలీని అందిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

సందడిగా ఫ్యామిలీ రిట్రీట్



వేదికపై మాట్లాడుతున్న చర్చి పెద్దలు

విశాఖ విద్య: స్క్రిప్చర్ యూనియన్, సీఎస్ఎస్ఎం విశాఖపట్నం ఆధ్వర్యంలో ఎన్ఏడీ కొత్త రోడ్డులోని యునైటెడ్ క్రైస్ట్ చర్చిలో ఫ్యామిలీ రిట్రీట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్,సుజాత, విజయనగరం మహారాజా కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ శారా మహారాజన్ హాజరై సమాజంలో జరుగుతున్న పలు సంఘటనపై చర్చించారు. కుటుంబ వ్యవస్థ, భార్యాభర్తలు, పిల్లలు– బాధ్యతలు, విలువలు, మంచి చెడులపై చర్చించి పలు సూచనలు సలహాలు చేశారు. ప్రొఫెసర్ శారా మహారాజన్ మాట్లాడుతూ టెక్నాలజీ యుగంలో నైతిక విలువలు గురించి మన పిల్లలకు చెప్పడం చాలా అవసరమన్నారు. పిల్లలు ఎదుటివారిని మన స్ఫూర్తిగా గౌరవించేలా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో స్క్రిప్చర్ యూనియన్ స్థానిక యూనిట్ చైర్మన్ కేపీ జాన్సన్, కన్వీనర్ జి. జాన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ పౌర్ణమి పూజలకు పోటెత్తిన భక్తులు



అలివేలు మంగమ్మకు అభిషేకం చేస్తున్న అర్చకులు

పెందుర్తి: శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా పౌర్ణమిని పురస్కరించుకుని సప్తగిరినగర్‌లోని అలివేలు మంగమ్మ సన్నిధిలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి 108 కలశాలతో పసుపు ద్రవ్యంతో అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అలంకరణ చేసి నక్షత్ర హారతి ఇచ్చారు. లక్ష్మీ సహస్రం, విష్ణు సహస్ర నామార్చనలు జరిపారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

- సాధూమఠం రమా సత్యనారాయణస్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణశర్మ, ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో అర్చనలు చేశారు. ప్రసాద వితరణ చేపట్టారు.



స్వామి వారికి పౌర్ణమి తిరువీధి నిర్వహిస్తున్న అర్చకులు, సిబ్బంది

సింహగిరిపై..

సింహాచలం: సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శనివారం సింహవల్లీ తాయారు, చతుర్భుజ తాయారు, సువర్ణ అమ్మవార్లకి కుంకుమార్చనలు నిర్వహించి హారతులు అందజేశారు. స్వామివారికి పౌర్ణమి తిరువీధిని వైభవంగా నిర్వహించారు. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను పల్లకిలో అధిష్ఠింపజేశారు. ఆలయ మాడ వీధుల్లో తిరువీధి వైభవంగా నిర్వహించారు. అర్చకుడు పవన్‌కుమార్, పారాయణదారులు ఈ కార్యక్రమం నిర్వహించారు.

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Goods

INDUSTRY FOR SALE / LEASE
- Small scale industry for lease and sale with running condition at Sabbavaram. Contact : 98490 14946 [SCA25007124]

Real Estate

COMMERCIAL SPACE FOR SALE
- (New) Commercial Space 3500 Sft. 3rd Floor, 3.70 Cr, Nr. Passport Office (Muralinagar) A to Z Real Eastate. Ph : 95421 56666 [V- 7273]

FOR SALE
- 10,000 Sqft Commercial Building for sale Schools/ Hospitals/ Malls/ Hostels 660 SqYd Nr: HP Petrol Pump @BC Rd. Gajuwaka. Parking Avlb. Ph: 9849402090 [HA-16850]

FLAT FOR SALE
- Ready to occupy new 3 Bed Room, 1600 sft. N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph : 99492 92699 [V- 7241]
- 3 BHK NF 1800 Sft. each Floor one flat at Revenue Nagar Layout Midhilapuri Vuda Colony UDS 66 sqyds. Cell: 7989172885, 9949912525 [SCA-25006946]

HOUSE FOR SALE
- పెందుర్తి జుత్తాడలో G+3 (సెల్లార్ ఇండివిడ్యువల్ హౌస్) N/F, 1250 Sft., 140 Sq.yds, కార్ పార్కింగ్, 30 Ft. CC రోడ్, NH-16 రోడ్ దగ్గరలో. ఫోన్ : 99493 47651, 80965 89747 [SCA25006974]
- రాంపురం జంక్షన్‌కు చేరువలో గల జనచైతన్య లే-అవుట్‌లో 152 గ॥లు S/E కార్నర్ 3 BHK & 116 గ॥లు వెస్ట్ ఫేసింగ్ 2 BHK న్యూలీ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకమునకు కలవు. ఫోన్: 91547 88788 [V- 14191]

PLOT FOR SALE
- Plot for sale. 675sq. Yards east facing size 60×100 GVMC Limits at bheemili. cont.98561 99999, 96427 71999 [SCA25007134]

PREMIUM FLAT FOR SALE in SIVAJIPALEM
2 BHK, 920 SFT
North facing
opp: Sivaji park Road
9866122731, 9000922731

TO-LET
2 BHK Flat above Rao's Furniture, Main Road, Dabagardens for rent for Office / Residence purpose.
98666 10474
83309 30838

- తమిళనాడు, అరుణాచలం దేవస్థానం నుండి 1కి.మీ లోపు ఉన్న 2520 sq .f.t plot (36×70) అమ్మకం.సంప్ర: ✆ 81229 49848 [B-SCA25007154]
- డైరెక్ట్ ఓనర్ భీమిలి దగ్గర ASR ఉడా లేఅవుట్‌లో 266 చ॥గ॥ ఉత్తర ఫేసింగ్ (ప్లాట్ నెం 11) ఖాళీస్థలం 62 లక్షలకే అమ్మకంనకు కలదు. ఫోన్ : 83330 85135 [SCA25007193]
- జనచైతన్య సాయిభారతి లేఅవుట్ పెందుర్తి దగ్గర్లో చింతలపాలెం విలేజ్, కొత్తవలస మం॥ 220 Sq.yds 3 బిట్లు, 660 గజాలు అమ్మకం, డైరెక్ట్ పార్టీస్ మాత్రమే, గజం : 11,000/-. ఫోన్: 98662 68791 [SCA25006985]
- 112 Sq.Yards, West & South Facing Corner bit, B.PATTA Plot For Sale at Cheemalapalli, Vepagunta, Visakhapatnam. Cell: 77948 26155 [SCA25006871]
- Ready to occupy : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, మధుపాడ గ్రామ పరిధిలో పంచాయితీ స్థలాలు 100 గజాలు 3.5 లక్షలకే. కావల్సినవారు సంప్ర. ఫోన్: 63001 72408 [V- 2835]

SITE FOR SALE
- Smart Land Reality, Sampathipuram Vuda Approval, East Facing, 167 Yards (3.5 Cents) 40 Feet Internal Roads, Near Kendriya Vidyalaya, Anakapalli-Kondaram Road. Ph: 87901 39632 [V- 791093]

TO-LET
- 2100 sft 5 Bed roomed Duplex for residential/ Guesthouse/ Office for Rent. with Carpark, Visalaxinagar. Ph:94930 26234 / 75699 18731. [SCA25007105]

VMRDA PLOTS
Highway attached Project
BHOGAPURAM
@ Rs. 18,999 sq.yd
Location in Demand
9494790717, 9505061007

- 2BR 10flatsTOLET group housing/ coaching centre/Office/hostel etc at bhimili Anandavanam road point. 93988 98559 / 94930 26234. [SCA25007107]

Services

ASTROLOGY
- జ్యోతిష్యం వాటికి పరిష్కారం చూపబడును (ప్రేమ వివాహం, సంతానం, విద్య, వ్యాపారం,విదేశీయానం) మొ. సమస్యలకై 9989689194 బాబారజా ఖాన్ [H-783420]

GOLD LOANS
- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 14035]

OLD AGE HOME
- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన పున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90108 92178 [SCA25006954]

Wanted
- SBI Life : Wanted Managers M/F Fixed Salary. 25K + Incentive. Qlf : Inter, Graduation. Age : 25-45. House wifes & Ex. Servicemen. Ph : 86882 55733 [V- 14236]
- Required Electronic goods procurement field executives from all Electronic stores. Contact No: 9133399257 [G-191]

CHANGE OF NAME
I, Kokkiligadda Amos Vinaya Kumar, (New Name) S/o. Late Kokkiligadda Gangaraju, Resident of Door No. 43-17-1, Sree Nivas, 1st Floor-102, Venkatraj Nagar, TSN Colony, Visakhapatnam-530016, Andhra Pradesh, India, Now changed my Name from Kokkiligadda Amos Vinay Kumar (old name) to Kokkiligadda Amos Vinaya Kumar (New Name) Hence forth known as Kokkiligadda Amos Vinaya Kumar for all purpose.

- గ్రీన్ సిటీ గాజువాక దగ్గర మా కంపెనీ యందు HR & అడ్మిన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కంప్యూటర్ & కమ్యూనికేషన్‌లో అనుభవం కలిగిన లేడీస్ / జెంట్స్ ఈ క్రింది ఇ-మెయిల్‌కి Resume పంపగలరు. mail@adelaar.in. Cont : 90105 59955 [SCA25006779]
- గాజువాక, ఎండాడ, మధురవాడ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం : రూ.14,000/- ✆ : 97051 56333, 78421 81184 [R-69]
- రిటైర్డ్ ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు మార్కెటింగ్ మిత్రులకు రియల్‌ఎస్టేట్ రంగమునందు ఉచితంగా శిక్షణ మరియు తదనంతరం ఉపాధి కల్పించబడును. ఫోన్ : 97059 40444 [SCA25006027]
- ప్రముఖ లిమిటెడ్ కంపెనీకి జిల్లాలోని అన్ని ఏరియాలకు మంచి వాక్చాతుర్యం గల అనుభవజ్ఞులైన మా॥ మేనేజర్స్, టీమ్ లీడర్స్, నెట్‌వర్క్ మార్కెటింగ్ లీడర్స్, టెలికాలర్స్ కావలెను. ప్రతిరోజు అద్భుత ఆదాయం. ✆ : 90634 32247. పూర్తి ట్రైనింగ్ ఇవ్వబడును [R-7686]
- విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం:20-25,000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671 [B-1272875]
- ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీ 20K. ఫోన్: 8977639662, 8977639663 [SCA25007136]
- షిరిడిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో లేడి వార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యభర్తలు కావలెను. ఫోన్: 8985114453, 9391036931 [HA-16124]
- హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/మగ/జంట కావలెను. ఫోన్: 9347556162 / 8309615249 [HA-58956]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్
మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కాలనీ, మద్దిలపాలెం : 90101 96663
గాజువాక : 97059 33394
లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం